



ఓరుగల్లు వేదికగా తపాల ఉద్యోగుల

## 12వ జాతీయ మహాసభలు

- రేపటి నుంచి జరిగే సభలకు ఏర్పాట్లు
- మూడు రోజుల పాటు జరగనున్న సభలు
- వివిధ రాష్ట్రాల నుంచి అతిథుల రాక

8లో..


# వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 218 | శుక్రవారం | 01 మార్చి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


# కాళేశ్వరం పై కాంగ్రెస్ కుట్ర




- మాపై కోపం ఉంటే తీర్చుకోండి..
- రైతులపై పగ వద్దు..
- చలో కాళేశ్వరంలో ఉద్రిక్తత
- ప్రాజెక్టులపై సీఎంకు అవగాహన లేదు
- వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది. మాపై కొపం ఉంటే తీర్చుకోండి.. కానీ రైతులపై పగ పట్టొద్దు. తాగు, సాగు నీటి ప్రాజెక్టులపై సీఎం రేవంత్ కు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనీస అవగాహన లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల బృందం మేడిగడ్డ పరిశీలించింది. అయితే చలో కాళేశ్వరానికి వెళ్లిన బీఆర్ఎస్ నేతలను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.

వివరాలు 2లో..

- వరంగల్ వాయిస్, ప్రతినిధి




8లో

## గృహ జ్యోతితో పేదల జీవితాల్లో వెలుగులు

జీరో కరెంట్ బిల్ లాంఛనంగా ప్రారంభించిన కొండా సురేఖ

లబ్ధిదారురాలికి అందజేసిన మంత్రి

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

సీబీఐ కేసులో అప్రూవర్‌గా మారిన మాగుంట రాఘవ



8లో

2లో



## మేడిగడ్డ పర్యటన కాదు పాప ప్రక్షాళన యాత్ర

ప్రజా సంకల్ప యాత్రకు భారీ స్పందన | గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి

# కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్ర



**మాపై కోపం ఉంటే తీర్చుకోండి..**

**రాష్ట్రం, రైతులపై పగ వద్దు..**

**చలో కాళేశ్వరంలో ఉద్రిక్తత**

**ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌కు అవగాహన లేదు**

**వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**వరంగల్ వాయిస్, ప్రతినిధి:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది. మాపై కొపం ఉంటే తీర్చుకోండి.. కానీ రైతులపై పగ పట్టొద్దు. తాగు, సాగు నీటి ప్రాజెక్టులపై సీఎం రేవంత్ కు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనీస అవగాహన లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టొద్దని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్ లపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల బృందం మేడిగడ్డ పరిశీలించింది. అయితే చలో కాళేశ్వరానికి వెళ్లిన బీఆర్ఎస్ నేతలను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.

## మేడిగడ్డ బ్యారేజ్ పరిశీలన

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ దగ్గరకు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు చేరుకున్నారు. బ్యారేజ్ దగ్గర గేట్లను మూసివేసి, బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీఆర్ఎస్ నేతలు గేట్లను తోసుకుంటూ ముందుకు వెళ్లారు. మేడిగడ్డలో కుంగిన పిల్లర్ ను నేతలు పరిశీలించారు. మేడిగడ్డ పరిశీలనలో కేటీఆర్, హరీశ్‌రావు, కడియం శ్రీహరి, ప్రశాంత్ రెడ్డి, దయాకర్ రావు, నిరంజన్ రెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు. అనంతరం ప్రాజెక్టు వద్దే పవర్ పాయింట్ ప్రజేంటేషన్ నిర్వహించారు.

## రాష్ట్రం, రైతులపై పగ వద్దు..

రైతులు, రాష్ట్రంపై పగ పట్టవద్దు.. పగ, కోపం ఉంటే రాజకీయంగా తమపై తీర్చుకుంటే ఇబ్బంది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలన తర్వాత కేటీఆర్ మాట్లాడారు మేడిగడ్డకు సంబంధించి 1.6 కిలోమీటర్ల బరాజ్‌లో 50 మీటర్ల ప్రాంతంలో సమస్య ఉందని తెలిపారు. ఇలాంటివి గతంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు మాట్లాడడం సరికాదు. కాంగ్రెస్ హయాంలో కట్టిన కడెం, గుండ్లవాగు రెండుసార్లు కొట్టుకుపోయాయి. నాగార్జున సాగర్, శ్రీశైలంలోనూ లీకేజ్‌లు వచ్చాయి. సాగర్, శ్రీశైలంలో వచ్చిన లీకేజ్‌లను తాము రాజకీయం చేయలేదు. నిపుణుల సలహాలు తీసుకుని మేడిగడ్డను పునరుద్ధరించాలని కోరారు.

## ప్రాజెక్టుపై దుష్ప్రచారం సరికాదు..

మేడిగడ్డలో చిన్న సమస్యను భూతద్దంలో పెట్టి పెద్దదిగా చూస్తున్నారని అన్నారు కేటీఆర్. కాళేశ్వరం ప్రాజెక్టే నిష్ఫలమైందని, దీని ద్వారా రూ. లక్ష కోట్లు కొట్టుకుపోయాయని దుష్ప్రచారం చేయడం సరికాదు. తమపై ఏదైనా కోపం, రాజకీయ వైరం ఉంటే తీర్చుకోండి. మేడిగడ్డను మరమ్మతులు చేయొచ్చని నిపుణులు చెప్పారు. అధికారులు, నిపుణులతో కమిటీ వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. వరదలు వచ్చేలోగా మేడిగడ్డలో దిద్దుబాటు చర్యలు చేపట్టి, దాన్ని సురక్షితమైన స్థితికి తేవాలన్నారు. మేడిగడ్డ విషయంలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. సాగునీరు లేక ఇప్పటికే కరీంనగర్‌తో పాటు ఇతర జిల్లాల్లోనూ పంటలు ఎండిపోయే పరిస్థితులు వచ్చాయి. వానాకాలం లోగా రిపేర్లు పూర్తి చేసి రైతులకు నీళ్ల ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఉద్రిక్తత..

మేడిగడ్డకు చేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకొని మెయిన్ గేటు క్లోజ్ చేసి కార్యకర్తలను అనుమతించ లేదు. బ్రిడ్జి పైకి అనుమతించాలంటూ బీఆర్ఎస్ కార్యకర్తల ఆందోళనకు దిగారు. గేటును తోసుకొని మేడిగడ్డ బ్యారేజీ పైకి వెళ్లిన బీఆర్ఎస్ కార్యకర్తల తోపులాటలో పోలీసులకు, కార్యకర్తలకు స్వల్ప గాయాలు అయ్యాయి. తొక్కిసలాటలో మహిళా కార్యకర్తలకు సైతం గాయాలయ్యాయి.

## రైతుల పొలాలు ఎండబెట్టొద్దు..

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ లో కుంగింది మూడు పిల్లర్లు మాత్రమే అని, వాటిని సరిచేసి వ్యవసాయానికి నీళ్లు ఇవ్వాలన్నారు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి. వ్యవసాయాన్ని రాజకీయాలతో ముడిపెట్టి.. రైతుల పొలాలను ఎండబెట్టొద్దన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మేడిగడ్డను సరిచేయాలి. లేకుంటే గడపగడపకూ వెళ్లి రైతులను చైతన్యం చేస్తాం.. ఇంటికో వంద మందిని జమచేసి ఇంజనీర్ల సహకారంతో రైతులతోనే దీన్ని రిపేర్ చేయించుకుంటాం. రాజకీయాన్ని, వ్యవసాయాన్ని కాంగ్రెస్ కలిపి చూడొద్దు. ఏ ప్రభుత్వమైనా రైతుల కడగండ్లు తీర్చాలన్నారు. రైతుబంధు ఇవ్వకున్నా అప్పుచేసి సాగు చేశారు. ఇప్పుడు ఆ పంటలు ఎండిపోవడంతో రైతులు అవస్థపడుతున్నారు అని తెలిపారు.

## ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదు..

కాంగ్రెస్ నాయకులకు ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదని కేటీఆర్ మండిపడ్డారు. రాజకీయ లబ్ధి కోసమే కాళేశ్వరం ప్రాజెక్టుపై అర్ధసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఆ ప్రాజెక్టుతోనే నేడు అనేక జిల్లాలు సస్యశ్యామలమయ్యాయని చెప్పారు. పిల్లర్లు కుంగడం వంటి చిన్న ఘటన జరిగితే మరమ్మతు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. గతంలో అనేక ప్రాజెక్టులు నిర్మించినప్పుడు కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయన్నారు. అప్పటికప్పుడు వాటిని మరమ్మతులు చేశారు కానీ రాజకీయాలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు తిప్పి కొడతారని హెచ్చరించారు.

---

## FORM IV

Statement about ownership and other particulars about newspaper **WARANGAL VOICE** to be published inthe first issue every year after the last day of February.

1. Place of publication : WARANGAL
2. Periodicity of its publication : Daily
3. Printer's Name : **GADDAM KESHAVAMURTHY**
   Nationality : Indian
   Address : H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
4. Publisher's Name : **GADDAM KESHAVAMURTHY**
   Nationality : Indian
   Address : H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
5. Editor's Name : **GADDAM KESHAVAMURTHY**
   Nationality : Indian
   Address : H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
6. Names and addresses of individualswho own the newspaper and partners orshareholders holding More thanone per cent of the total capital :
   **GADDAM KESHAVAMURTHY,** Indian, H.NO. 4-7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.

I, **GADDAM KESHAVAMURTHY** hereby declare that the particulars given above are true to the best of myknowledge and belief.

Sd/- **GADDAM KESHAVAMURTHY**
Publisher

**Dt.01.03.2024**

---

# మేడిగడ్డ పర్యటన కాదు పాప ప్రక్షాళన యాత్ర

**గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి**

**వరంగల్ వాయిస్, పరకాల :** మేడిగడ్డ పర్యటన కాదు కేసీఆర్ పాప ప్రక్షాళన యాత్ర అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ లక్ష్మీ సాయి కన్వెన్షన్ హాల్ లో పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆస్తులను కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లేకుండా నిర్మిస్తే అవి ఈరోజు కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. కేటీఆర్ నేడు మేడిగడ్డ పర్యటనకు వెళ్తున్నాడని, అది బీఆర్ఎస్ పాప ప్రక్షాళన యాత్రగా ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ మాయమాటలతో అధికారంలోకి వచ్చి బీఆర్ఎస్ చేసిన అబండాలను ఎన్నో ఎత్తిచూపి ఇప్పుడు అధికారం రావడంతోనే వాటిని మర్చిపోయిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ - బీఆర్ఎస్ లోపాయి కారి ఒప్పందాలతో ఒకరిని ఒకరు కాపాడుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కనుమరుగవుతుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా గెలిచి దేశాన్ని అగ్రస్థానానికి తీసుకువెళ్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళి ప్రసాద రావు, యాత్ర ప్రముఖ్ చాడ శ్రీనివాస్ రెడ్డి, మాజీ శాసన సభ్యుడు కొండేటి శ్రీదర్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జు సత్యనారాయణ రావు, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, కొండి జితేందర్ రెడ్డి , ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, కార్యదర్శి ఎర్రం రామన్న, అసెంబ్లీ కన్వీనర్ ములుక ప్రసాద్, మాదరపు రతన్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, జంగిలి నాగరాజ్, ఎరుసడ్ల సదానందం, గోగుల రాజిరెడ్డి, పుట్ట రవీందర్, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారీ, మార్త రాజభద్రయ్య, చిటూరి అశోక్, సిరంగీ సతీష్ కుమార్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# లాస్య నందిత రోడ్డు ప్రమాదం కేసులో కీలక మలుపు

## టిప్పర్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్న పోలీసులు

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదం కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. గత నెల 23వ తేదీ తెల్లవారుజామున పటాన్‌చెరు సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో లాస్య ప్రయాణిస్తున్న కారు రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన లాస్య.. ఘటనా స్థలంలోనే మృతి చెందారు. అయితే, ఆమె ప్రయాణిస్తున్న కారు ముందుగా టిప్పర్‌ను ఢీకొని ఆ తర్వాత రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌ను ఢీకొన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. తాజాగా, ఓఆర్ఆర్‌పై ఆమె వాహనాన్ని ఢీకొన్న టిప్పర్‌ను పటాన్‌చెరు పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలిలో రికార్డయిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఆ టిప్పర్‌ను గుర్తించి, సీజ్ చేశారు. దానిని నడిపిన డ్రైవర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. లాస్య కారును ఆమె పీఏ ఆకాశ్.. నిద్రమత్తులో నడిపినట్టు తెలుస్తుంది. ముందుగా టిప్పర్.. కారును ఢకొందా లేదా కారు టిప్పర్‌ను వెనక నుంచి ఢకొ?ట్టడం వల్ల ప్రమాదం జరిగిందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు లోతుగా విచారిస్తున్నట్లు తెలుస్తుంది.

## తెలుగు వెలుగు ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు-2024ను పురస్కరించుకొని వివిధ రంగాల్లో కృషి చేసిన వారి నుంచి తెలుగు వెలుగు ఉగాది మహానంది, మయూరి జాతీయ పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ చైర్మన్ పోలోజురాజ్ కుమారా చార్యులు, జాతీయ కన్వీనర్ డాక్టర్ వలబోజు మోహన్ రావు, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, గీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముకాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థలం కళాకారులు, జ్యోతిష్యం, వాస్తు, పురోహితం, సైన్స్ అండ్ టెక్నాలజీ, యోగ, డోలక్, హార్మోనియం, భజన, సామాజిక సేవా, క్రీడలు, షార్ట్ ఫిలిం, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళా యువజన సంఘాలు, పర్యావరణ పరిరక్షణ. గ్రామీణాభివృద్ధి, గ్రామ, పట్టణ ప్రజాప్రతినిధులలతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ నెల 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9100174351, 9441261585 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఎంపికైన పురస్కార గ్రహీతలకు ఏప్రిల్ మాసంలో హైదరాబాద్ లో నిర్వహించే కార్యక్రమంలో పురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక చేయూత



**వరంగల్ వాయిస్, గీసుకొండ :** ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన కంపెల్లి కనకమ్మ, పేర్ల మల్లయ్య కుటుంబాలను పరామర్శించి బాధిత కుటుంబాలకు రూ. 5000ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపించగా ఆ నగదును అల్లం మర్రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కందికొండ రాజు, గాడుదుల బొందాలు, పేర్ల రవి, మాదాసి రాంబాబు, మర్రి క్రాంతి, కందికొండ రాజకుమార్, మర్రి ఎల్లయ్య, తోట కమలాకర్, ఎంబాడి మహేందర్, దేవ నాగరాజ్, సర్కిటి రాజయ్య, అనిల్, ఉదయ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల త్యాగం వృధా కానివ్వం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణ కేంద్రంలోని అమరధామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరులకు ఘన నివాళి అర్పించారు. మాదిగ అమరవీరుల ప్రాణత్యాగం వృధా కానివ్వమని పరకాల కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్,. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ అన్నారు. స్థానిక పరకాల పట్టణ కేంద్రంలోని అమరధామంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పూలమాలలతో నివాళులర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ మాదిగల ఆత్మగౌరవ సమస్య అయినటువంటి ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన మాదిగ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. వర్గీకరణ సాధించేంత వరకు మాదిగలు వర్గీకరణ పట్ల చిత్తశుద్ధితో ఏకమై మందకృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలపరుస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ప్రశాంత్ మాదిగ, పెయింటర్స్ అసోసియేషన్ పరకాల మండల అధ్యక్షుడు గోపాల్ మాదిగ, బొచ్చు చంద్రశేఖర్ మాదిగ, మడికొండ నవీన్ మాదిగ, గోల్కొండ కృష్ణ మాదిగ, బొచ్చు సంపత్ మాదిగ, రాజేష్ కుమార్, జిల్లెల్ల ప్రవీణ్, రమేష్, రాజు, రాజ్ కుమార్, యాకయ్య, పవన్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్ జ్యోతి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని చారిత్రాత్మకమైన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 100 సంవత్సరాల చరిత్రలో మొట్టమొదటి మహిళా ప్రిన్సిపాల్ గా రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ సుంకరి జ్యోతి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ కళాశాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని, బోధన, పరిశోధన మౌలిక వసతులు కల్పనకు తగు చర్యలు చేపడతానన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి మినీ క్యాంపస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అని ఆమె పేర్కొన్నారు. ప్రొఫెసర్ జ్యోతి ఆర్ట్స్ కళాశాలలో 1992-95 వరకు బీఎస్సీ అభ్యసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి 1995 -97 వరకు ఎంఎస్సీ ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. 2006లో కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్ డీ చేశారు. ప్రొఫెసర్ జ్యోతి పర్యవేక్షణలో నాలుగు పీహెచ్డీ డిగ్రీల అవార్డు అయ్యాయి. తన పర్యవేక్షణలో ఏడుగురు పీహెచ్ డీ పరిశోధకులు ఉన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గా, పరీక్షల నియంత్రణ అధికారిగా, డిప్యూటీ డైరెక్టర్ సైన్స్ కోర్సెస్ దూరవిద్య కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నేషనల్ సర్వీస్ స్కీం, యోగ సెంటర్ డైరెక్టర్ గా పని చేశారు. 27 జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పాల్గొన్నారు. 2002లో జాతీయ ఎన్ఎస్ఎస్ అవార్డు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా తీసుకున్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సరళ, మాధవి అధ్యాపకులు, ప్రొఫెసర్ హనుమంతు, డాక్టర్ ఉష, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శ్రీలత. డాక్టర్ రమేష్, డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ సరిత, కళాశాల పీఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి, బోధనేతర సిబ్బంది రాజు, రాజేందర్, రాధాకృష్ణ, సుధాకర్



తదితరులు అభినందనలు తెలియజేశారు.

### వైస్ ప్రిన్సిపల్‌గా డాక్టర్ రమేష్..



కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గా సామాజిక శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ పుల్లా రమేష్ శుక్రవారం ప్రొఫెసర్ హనుమంతు నుంచి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో కళాశాల అభివృద్ధికి పని చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల బోధన బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## ఇండ్లను అర్హులైన పేదలకు పంచాలి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పెండింగ్ లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని సీపీఎం డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు పంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సుర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడే ముందు అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెబితే మహబూబాబాద్ పట్టణంలో 6000 మంది అర్హులు దరఖాస్తు చేసుకున్నారు. పది సంవత్సరాలు అవుతున్నప్పటికీ 200 ఇండ్లు మాత్రమే పూర్తి చేయగా మరో 150 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వెంటనే కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించి నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్, కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని వెంటనే ఇండ్ల నిర్మాణం చేపట్టి అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్, పట్టణ కమిటీ నాయకులు రావుల రాజు, తోట శీను, యమగాని వెంకన్న, చిగురుపాటి రమేష్, ఎస్ కే బేగం, వంకుడొతు రమాదేవి, బానోతు ప్రకాష్, బానోతు మోతిలాల్, మేకల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ ధ్యేయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** ప్రోగ్రెసివ్ రికగ్నైటెడ్ టీచర్స్ యునియన్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి ఉపాధ్యాయుల సంక్షేమ నిధి బాండ్లను నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్ కు అందజేశారు. ఈ బాండ్ పేపర్లను పీఆర్టీయూ నడికూడ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సంక్షేమ నిధి బాండ్ పేపర్లను హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి మండలంలోని ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా పలిత శ్రీహరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూ సంఘం ఎప్పుడు ముందుంటుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలే కాకుండా ఉపాధ్యాయుల సంక్షేమం కూడా ముఖ్యమని భావించిన పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఆ నిధికి సంబంధించిన బాండ్ పేపర్లను శుక్రవారం ఉపాధ్యాయులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నందికొండ రఘోత్తమ్ రెడ్డి, నడికూడ మండల శాఖ అధ్యక్షుడు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్, ఉపాధ్యాయులు భద్రయ్య, రామయ్య, కోటేశ్వర్, జగదీశ్వర్, రాజేందర్, ఝాన్సీ పాల్గొన్నారు.

# ఆర్టీఐ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్లను శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రావీణ్య మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడికి భారత్ వంటి అనేక ప్రజాస్వామ్య దేశాలలో సమాచార హక్కు ప్రాథమిక హక్కులలో భాగంగా అత్యంత విలువైన మానవ హక్కుగా గుర్తించారన్నారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పథకాల గురించి అవగాహన పెంచుకోవడానికి కూడా సమాచార హక్కు ఉపయోగపడుతుందన్నారు. ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని శక్తివంతమైన సాధనంగా ఉపయోగించాలని, అప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం సక్రమంగా అమలవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, విద్యా అధికారులు, పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, మైనింగ్ అధికారులు, మెడికల్ సిబ్బంది, అంగన్వాడీ ఉద్యోగులు, అన్ని శాఖల అధికారుల సమక్షంలో విద్యార్థులకు, యువకులకు సమాజంలో సమాచార హక్కు చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏ ఏ కార్యక్రమాలు ప్రజలకు అవసరం పడతాయని అవగాహన సదస్సును ఏర్పాటు చేయుటకు రాష్ట్ర కమిటీ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, నమిండ్ల హరీష్, పవన్ కళ్యాణ్, మంద ప్రవీణ్, బోయిని నగేష్, కాషిపాక సుష్మిత, సిలువేరు సురేశ్, విష్ణు, సంధ్య, భోగం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోసం చేసిన బీజేపీని ఓడిస్తాం

## డాక్టర్ పిడమర్తి రవి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసినందుకు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించి ఇంటికి సాగనంపుతామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. మాదిగల జోడో యాత్రలో భాగంగా గురువరం హనుమకొండ పట్టణంలో యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పిడిమర్తి రవి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడిస్తామన్నారు. బీజేపీని ఓడించడం మాదిగలకే సాధ్యమని, మాదిగల చెప్పు డప్పు సాక్షిగా ఓడిస్తామన్నారు. వర్గీకరణ హామీని నిలబెట్టుకోని బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా చేస్తామని అన్నారు. అతి పెద్ద కులమైన మాదిగలకు మూడు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు బొలికొండ వీరేందర్ అన్నారు. జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావలసిన పదవుల వాటా, సీట్ల వాటా రిజర్వేషన్ల వాటా రావాలని ఎంహెచ్ పీఎస్ అధ్యక్షుడు మైస ఉపేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీలు మాదిగలకు మూడు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని రెండు రిజర్వ్ స్థానాలు ఒకటి జనరల్ స్థానం మాదిగలకు కేటాయించాలని తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డ యాదయ్య, మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఒక్కలగడ్డ చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద కులమైన మాదిగలకు నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాలని తెలంగాణ దళిత బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గజ్జల మల్లికార్జున కోరారు. ఈ కార్యక్రమంలో మహా ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగరావు, బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ యూత్ జేఏసీ అధ్యక్షుడు నక్క మహేష్, బీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష, ఇంచార్జిలు కడపకు రాజేందర్, ఇప్పటి కిషోర్, బరిగల బాబు, దారా దేవేందర్, నమిల్ల భాస్కర్, యాకయ్య సురేష్, నాగరాజు, నరేష్ పాల్గొన్నారు.

## థర్డ్ డిగ్రీ ఘటనపై కేటీఆర్ సీరియస్

### పోలీసులు చట్టానికి లోబడి పని చేయాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** మేడిగడ్డ పర్యటనకు వెళుతున్న క్రమంలో పరకాలకు చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ సుమాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, పరకాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇటీవల పరకాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించడంపై వివరించారు. దీంతో ఆ ఘటనపై కేటీఆర్ సీరియస్ అయ్యారు. వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝాకు కేటీఆర్ ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐని సస్పెండ్ చేసి మిగతా అధికారులను కాపాడడం సరికాదన్నారు. పోలీసుల దాడిలో తీవ్ర గాయాలైన మా నాయకులను నన్ను కలవడానికి వస్తుంటే హౌస్ అరెస్ట్ చేయడం ఏంటని సీపీని ప్రశ్నించారు. ఏ పార్టీ అధికారంలో ఉందనేది కాదు.. పోలీసులు చట్టం, న్యాయానికి లోబడి పని చేయాలని కేటీఆర్ సీపీకి సూచించారు. పోలీసుల ఓవరాక్షన్ ఖండించిన కేటీఆర్ కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ అంశంలో మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయిస్తామని కేటీఆర్ బాధితులకు తెలిపారు. దాడులకు భయపడకుండా కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండ కట్టాలని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.

## కొలువుల భర్తీ ప్రక్రియ హర్షణీయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వం ఇటీవల చేపడుతున్న కొలువుల భర్తీ, నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ హర్షణీయమని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్(టీఎస్సీపీఎస్) హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డిపాటి హరికుమార్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో విద్యను బలోపేతం చేసే క్రమంలో మెగా డీఎస్సీ ప్రకటన ద్వారా నిరుద్యోగుల ఆశలు తీర్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోటిఫికేషన్ ప్రకటించడం, అధికారం చేపట్టిన సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని నిలుపుకునే దిశలో ప్రజా పాలన ద్వారా అడుగులు వేయడం ద్వారా మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని చాటారన్నారు. ఈ డీఎస్సీతో పాటు ఇటీవల వివిధ డిపార్ట్ మెంట్లలో నూతనంగా వృత్తిలోకి చేరబోయే ఉద్యోగులకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు అవుతున్న విధంగా పాత పెన్షన్ పునరుద్ధరణ చేసి ప్రభుత్వం రాష్ట్ర ఉద్యోగుల పక్షపాతి అని మరోసారి చాటుకుంటుందని హరికుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## డివిజన్‌లో కార్పొరేటర్ రవి పర్యటన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** గతంలో నిర్మించిన మురుకు కాలువలు రాబోవు రోజులకు ఉపయోగపడు విధంగా నిర్మాణం చేపట్టకపోవడం వలన మురుగునీరు నిలిచిపోతుందని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. తమతమ ప్రాంతాలలో నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టే వారిని కాలువలలో మట్టి పడకుండా చూడవలసిన బాధ్యత స్థానికులేదనన్నారు. ఇంటి నిర్మాణం చేపట్టేవారు మురుగుకాలువులపై స్లాబ్ వేయడం వలన కాలువలలో పేరుకుపోయిన చెత్తా చదరాన్ని తొలగించాలంటే సాధ్యపడడం లేదన్నారు. డివిజన్ లోని అనేక ప్రాంతాలలో రోడ్ల డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందని, నూతన కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగు చొరవ చూపుతానన్నారు. చెత్తా చెదారాన్ని మురుగు కాలువలలో వేయకూడదని, స్వచ్ఛ ఆటో సిబ్బందికి అందజేయాలని ఆయన కోరారు. నాన మియా తోటలో కొన్ని ప్రాంతాలలో కార్పొరేటర్ మరుపల్ల రవి పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జవాన్ ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన సీనియర్ వైద్యులు గుండాల శంకరయ్య గురువారం తెల్లవారుజామున హఠాత్తుగా మరణించారు. మృతుడికి భార్య, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆర్ ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నడికూడ మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో మృతుడి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి రాజేందర్, స్థానిక వైద్య మిత్రులు పసుల సంజీవయ్య, నాగుర్ల సంతోష్, కిన్నెర సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 3న ఎమ్మెల్యేలకు, మంత్రులకు సన్మానం

### విజయవంతం చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ పిలుపు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పీఎస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ మార్చి 3న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్ లో జరిగే నూతన ఎమ్మెల్యేలకు, మంత్రులకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సన్మాన సభకు పార్టీలకతీతంగా, కులాలకు, మతాలకు అతీతంగా అధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా అయినందున ఈ జిల్లాలో అత్యధికంగా గిరిజనులు ఉన్నందున ఈ గిరిజన ప్రజల తరఫున లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ శ్రీను నాయక్, జిల్లా యువజన అధ్యక్షుడు ధారావత్ రమేష్ నాయక్, టౌన్ గౌరవ అధ్యక్షుడు మల్సూర్ నాయక్, మండల అధ్యక్షుడు దేవేందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి నగేష్ నాయక్, కార్యదర్శి భూక్య హథిరాం నాయక్, ప్రధాన కార్యదర్శి సంతోష్ నాయక్, టౌన్ కార్యదర్శి గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జువెనల్ జస్టిస్ చట్టంపై అవగాహన సదస్సు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** హనుమకొండలోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో జువెనల్ జస్టిస్ ఆక్ట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్, మాజీ సీడబ్ల్యూసీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి జేజే ఆక్ట్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలతో ఏ విధంగా చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్స్ నడపాలో తెలియజేశారు. 0 నుంచి18 సంవత్సరాల లోపు పిల్లలు జువెనల్ జస్టిస్ పరిధిలో ఉంటారన్నారు. వీరికి ఏ సమస్యలు ఉన్నా వీరికి టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఉంటుందని తెలియ చేయాలని అన్నారు. అందరి లాగానే మానసిక దివ్యాంగులకు హక్కులు ఉంటాయని, బాలల హక్కులను కాపాడటం అందరి బాధ్యతని, ఎవరూ వాటిని ఉలంఘించినా జువెనల్ జస్టిస్ ఆక్ట్ ప్రకారం శిక్షార్హులవుతారని ఆమె తెలిపారు. పిల్లల కేర్ అండ్ ప్రొటెక్షన్ లో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఆశ్రమాలు జాగ్రత్తగా నడుపుకోవాలని డాక్టర్ అనితా రెడ్డి సూచించారు. దేని గురించి తెలియకపోయిన, ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న తను సహాయం చేయడానికి ఎప్పుడు సిద్ధంగా ఉన్నానని, వీరికి చేసే సేవ విశ్వమానవ సేవ అని పేర్కొన్నారు. పిల్లల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పిల్లలతో చాలా సమయం గడిపారు. వసుధ, హరిత, రాజేందర్ రెడ్డి, పిల్లలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవి ఆధ్వర్యంలో మార్చి 3న ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంపై వైద్య సిబ్బందితో మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ ఈ నెల 3న అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో రెండు చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. మరిపెడ మండలంలో సుమారుగా 7209 మంది పిల్లలకు మొత్తం 34 బూత్ లు అంగన్వాడీ, గ్రామపంచాయతీలలో, బస్టాండ్ లలో, ఒక మొబైల్ టీంతో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు . అదేవిధంగా 4, 5 న కూడా ఇంటింటికి తిరిగి ఎవరైనా మిస్సైన పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్స్ డాక్టర్ స్వామి, సాయిశ్రీ, సిరి, ఝాన్సీ, తరణి, సూపర్ వైజర్లు కృష్ణ, శోభ, లక్ష్మి, మోహినమ్మ, ఝాన్సీ, కీర్తి, రాములమ్మ, రోజామణి, అంగన్వాడీ టీచర్స్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ 61వ డివిజన్ హనుమకొండ వడ్డేపల్లి 100 ఫీట్ రోడ్ లో లోటస్ అపార్ట్ మెంట్ ఎదురుగా కోటి 50 లక్షల నిధులతో ఏర్పాటు చేస్తున్న డ్రైన్ అభివృద్ధి పనులకు శుక్రవారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగ పర్యటించినప్పుడు ఇక్కడ డ్రైన్ లేక వరదల సమయంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నామని తనకు విన్నవించారని, ఎమ్మెల్యేగా ఎన్నిక కాగానే డ్రైన్ ఏర్పాటు చేస్తానని వాగ్దానం చేయడం జరిగింది. అందులో భాగంగా నేడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని వరంగల్ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి నెరవేర్చారు. గత ప్రభుత్వంలో పాలకులు కేవలం హామీలకే పరిమితమయ్యారు. కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏవైతే హామీలు ప్రజలకు ఇచ్చారో అవి నెరవేర్చడం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పక చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గజపాక రమేష్, యూత్ కాంగ్రెస్ నేషనల్ డెలిగేట్ సాగరిక రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల రమాకాంత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు తాళ్ళపల్లి సుధాకర్, అనుకోటి పున్నం, మల్లా రెడ్డి, కట్ట రఘుపాల్ రెడ్డి, మండల సమ్మయ్య, మొహమ్మద్ గౌస్ పాషా అభినవ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామిని తాకిన సూర్యకిరణాలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 20వ డివిజన్ లో శుక్రవారం అతి పురాతనమైన, ప్రసిద్ధిగాంచిన రంగనాథ స్వామి దేవాలయంలో ఉదయం ఆరు గంటల ఒక నిమిషానికి రంగనాథ స్వామి వారిపై సూర్యకిరణాలు పడ్డాయి. ఈ సందర్భంగా రంగనాథ్ స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంగనాథ స్వామి వారిపై సూర్యకిరణాలు పడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగనాథ స్వామి ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మేడిగడ్డ సందర్శనకు వెళ్తున్న బస్సులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకుల యత్నం



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలను హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట టోల్ గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేయగా వరంగల్ జిల్లా మాజీ ఎమ్మెల్యే అనుచరులు కర్రతో కాంగ్రెస్ కార్యకర్తలపై దాడికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. వెంటనే పోలీసులు స్పందించి కాంగ్రెస్ పార్టీ నేతలను అదుపులోకి తీసుకొని బీఆర్ఎస్ వాహనాలను పంపించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ పోలేపాక అశోక్, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి, 65వ డివిజన్ అధ్యక్షుడు అయ్యల రామ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సౌరవ్ చరణ్, మడిపల్లె సర్పంచ్ చిర్రా సుమలత విజయకుమార్, మంద రాజు, రుద్రారం అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, రేగొండ :** నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో రేగొండ, గోరికొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 151మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 విలువ కలిగిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన యువతుల వివాహానికి ఆర్థిక సాయంతో పాటు తులం బంగారం అందజేసే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గత పాలకుల కంటే భిన్నంగా అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం తరఫున సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండింటిని ఇప్పటికే అమలు చేసిందని, మిగతా నాలుగు గ్యారంటీలు కూడా త్వరలో అమలు చేసే దిశలో చర్చలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వపాలన ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధి విషయంలో ప్రజాసమస్యల పరిష్కారంలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. గతంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కోసం దరఖాస్తులు పెట్టుకున్న వారందరికీ సాధ్యమైనంత త్వరగా చెక్కులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మి రవి , తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ నాయకులు గుటోజూ కిష్టయ్య, మేకల భిక్షపతి, గండి తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.

# జంక్షన్లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### కలెక్టర్, బల్దియా ఇంచార్జి కమిషనర్ ప్రావీణ్య

### బల్దియా, కుడా ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జంక్షన్లు, పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్, బల్దియా ఇంచార్జి కమిషనర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బల్దియా, కుడా ఇంజినీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జీహెచ్ఎంసీ డీసీఎఫ్ కృష్ణతో కలిసి పాల్గొని మహా నగర వ్యాప్తంగా పచ్చదనం సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో 9 జంక్షన్లను, 2 పార్కుల పునరుద్ధరణతో పాటు నగరంలో పచ్చదనం పెంచడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలను (డీపీఆర్) వెంటనే సిద్ధం చేయాలని, ప్రస్తుతం హనుమకొండ బాలసముద్రంలో గల పార్క్ ను అభివృద్ధి చేసి చిల్డ్రన్స్ పార్క్ గా తీర్చిదిద్దడంతో పాటు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో సందర్శకుల ఆహ్లాదం వాతావరణం కల్పించుటకు గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో రోడ్డు కు ఇరువైపులా, సెంట్రల్ మిడియన్ లలో మొక్కలు నాటడంతో పాటు జంక్షన్లలో థీమ్డ్ బేస్ నిర్మాణాల ఏర్పాటు చేసి నగర సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, హెచ్ఓ రమేష్, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, కుడా ఈఈ భీమ్ రావుతో పాటు స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమైనప్పుడే అధికారులకు గుర్తింపు

### శాయంపేట ఎస్సై దేవేందర్



**వరంగల్ వాయిస్, శాయంపేట :** ప్రజలతో మమేకమైనప్పుడే అధికారులకు తగిన గుర్తింపు లభిస్తుందని శాయంపేట ఎస్సై దేవేందర్ అన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ పరకాల బ్రాంచ్ లో డెవలప్ మెంట్ ఆఫీసర్ గా పని చేసిన దేవరనేని వెంకటేశ్వరరావు పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్ వీకేకే ఫంక్షన్ హాల్ లో జరగగా ముఖ్యఅతిథిగా ఎస్సై దేవేందర్ పాల్గొని మాట్లాడారు. ఉద్యోగరీత్యా పదవీ విరమణ ప్రతి ఒక్కరికి ఉంటుందన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఉద్యోగరీత్యా పదవీ విరమణ పొందినప్పటికీ భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. అనంతరం పూలమాలలు శాలువా మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ చీఫ్ మేనేజర్ బిజినెస్ నాగేశ్వరరావు, రిటైర్డ్ ఎస్ బీఎం విఠల్ రెడ్డి, రిటైర్డ్ డెవలప్ మెంట్ ఆఫీసర్ లు హనుమారెడ్డి, సిరాజ్, ఏజెంట్లు వెన్నంపల్లి పాపయ్య, బాల్నితిలక్ బాబు, తాటికొండ వీరస్వామి, వడ్లకొండ భాస్కర్, నామాల రమేష్, సాంబయ్య, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంలకు హెచ్ఎంఐఎస్‌పై శిక్షణ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** డివిజన్ పరిధిలోని 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు, ఐఎంఏ హాల్ లో శుక్రవారం హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంపై, హెల్త్ ఇండికేటర్స్ పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అంబరీష్ ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతిరోజు చేసే కార్యక్రమాలను ఆన్ లైన్ లో పొందుపరచాలని తెలిపారు. ముఖ్యంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గర్భిణీ స్త్రీల నమోదు, బాలింత సంరక్షణ చర్యలు, హెచ్ఐవీ కేసులను, టీబీ కేసులను, లెప్రసీ కేసులను, అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ కేసులను, జాతీయ కార్యక్రమాలను, హెచ్ఎంఎస్ పోర్టల్ లో ఎంట్రీ చేయాలన్నారు. దీనికి గాను శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిందు శ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, డీపీఎంఓ రవీందర్రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేబోయిన శ్రీనివాస్, ఇంచార్జి డీపీహెచ్ఎన్ఓ మంగమ్మ, డీపీఎం స్వప్న మాధురి, ఐసీటీసీ రమేష్, డీడీఎం సౌమిత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఫీజు బకాయిల పాపం బీఆర్ఎస్ ప్రభుత్వానిదే

**పెండింగ్ ఫీజు బకాయిలపై కలెక్టర్ ప్రావీణ్యకు వినతి**

**రూ.5500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలి**

**టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 3 సంవత్సరాలకు సంబంధించిన ఇంజినీరింగ్, డిగ్రీ, బీఎడ్ ప్రొఫెషనల్ కళాశాలకు సంబంధించిన రూ.5500 కోట్ల పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. బంగారు తెలంగాణ పేరుతో పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను చెల్లించకుండా విద్యార్థులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసినందుకుగాను తగిన మూల్యాన్ని చెల్లించుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.5500 కోట్ల పెండింగ్ ఫీజు బకాయిలు ఉండడం జరిగిందని, ఈ బకాయిల విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే బడుగు, బలహీన పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో ఉన్న అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేక, అద్దెలు కూడా కట్టలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎస్ఎఫ్ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి ఇరుగు రవీందర్, రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భైరపాక ప్రభాకర్, భూపాల్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ ముక్కిరాల జనార్దన్ రావు, తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి పిట్టల శ్రీనివాస్, ముదిరాజ్ పరకాల నియోజకవర్గం బాధ్యులు నరేష్, ఉమ్మడి వాణిజ్య సెల్ మాజీ అధ్యక్షుడు వెలగందల రవీందర్ గుప్తా, కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతే రాజిరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ వరంగల్ ఇంచార్జి ఇరుగు రవీందర్ పాల్గొన్నారు.

## ఐనవోలు మల్లికార్జున స్వామికి కృష్ణ ప్రసాద్ ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, ఐనవోలు :** విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఐనవోలు మల్లికార్జున స్వామిని బీజేపీ తెలంగాణ అధికార ప్రతినిధి, బీజేపీ వరంగల్ పార్లమెంట్ టికెట్ ఆశవాహులు, రిటైర్డ్ డీజీపీ టి. కృష్ణ ప్రసాద్ శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమకొండ చౌరస్తాలో నిర్వహించిన విజయ సంకల్ప సభలో ఆయన పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** రక్తదానం ప్రాణదానంతో సమానమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతో మంది మృతి చెందుతున్నారన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయాలని కోరారు. ఈ రక్తదాన శిబిరంలో 40 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు చెప్పారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ మదర్ వలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ యాదవ్, సంస్థ ప్రతినిధులు పూర్ణాచారి, రమాకాంత్, చందు రెడ్డి, రాజు, ప్రవీణ్, ప్రకాష్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డాక్టర్ హితేష్, వైద్య సిబ్బంది వెంకన్న, అరుణ, వనజ, నౌసీన్, మరియా, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరికలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఆర్మూర్ శాసనసభ్యుడు పైడి రాకేష్ రెడ్డి బింగి శ్రీనివాస్, కొత్త రవి ఉడుతల బాబురావు మాజీ బీజేపీ సీనియర్ నాయకులకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరు గత కార్పొరేషన్ ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడి పార్టీకి దూరమయ్యారు. శుక్రవారం రాష్ట్ర బీజేపీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు మార్తినేని ధర్మారావు ఆధ్వర్యంలో ఆర్మూర్ శాసనసభ్యుడు పైడి రాకేష్ రెడ్డి చేతుల మీదుగా కండువాలు కప్పుకొని మళ్లీ వీరు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఒంటేరు జయపాల్, జలగం రంజిత్, బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీ యాజమాన్య నూతన కార్యవర్గం ఎన్నిక




**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం శుక్రవారం హైదరాబాదులో ఏర్పాటైంది. అధ్యక్షుడిగా బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా శ్రీధర్ రావు, పరమేష్, ఉపాధ్యక్షులుగా నారాయణ గౌడ్, రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శిగా యాద రామకృష్ణ, కోశాధికారిగా శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పూర్వ అధ్యక్షులు ప్రకాష్, గింజల రమణారెడ్డి, సుందర్ రాజ్, కార్యదర్శులు హరిస్మరణ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల కార్యవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫాదర్ విజయ్ కుమార్‌కు పెరుమాండ్ల రామకృష్ణ నివాళి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఫాతిమాలోని బిషప్ అవరణలో ఫాదర్ విజయ్ కుమార్ అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులను వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాదర్ విజయ్ కుమార్ ఒక గొప్ప సామాజిక కార్యకర్త అని, పేదప్రజల కోసం వారి ఆరోగ్యం విషయంలో ముందుండి విమ్స్ ఆసుపత్రి మొదలవడానికి ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. పేద ప్రజల కోసం పరితపించే వ్యక్తి ఫాదర్ విజయ్ కుమార్ అని అన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేసేదాకా వొదిలిబెట్టం

**మోదీని మళ్లీ ప్రధానిని చేసుకుందాం..**

**తెలంగాణకు అధిక నిధులు తెచ్చుకుందాం..**

**కమలాపూర్ ప్రజాహిత యాత్రలో బండి సంజయ్**



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో 6 గ్యారంటీల అమలు కోసం పోరాడుతున్న బీజేపీ కావాలా? ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకుంటూ హామీల అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కావాలా? ప్రజలు తేల్చుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కోరారు. 6 గ్యారంటీలను అమలు చేసేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వంపై వివిధ రూపాల్లో ఒత్తిడి తెస్తూనే ఉంటామన్నారు. ఒకనాడు మేడిగడ్డ సందర్శనకు వెళితే పోలీసులతో అడ్డుకుని కొట్టించిన బీఆర్ఎస్ నేతలకు ఇయాళ అదే గతి పట్టిందని పేర్కొన్న బండి సంజయ్ కాలం ఎవరినీ వదిలిపెట్టబోదనే దానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు. ప్రజాహిత యాత్రలో భాగంగా శుక్రవారం సాయంత్రం హుజూరాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండల కేంద్రానికి విచ్చేసిన బండి సంజయ్ కు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. పూలు చల్లి కొందరు, మంగళహారతి పట్టి మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీమంత్రి ఈటల రాజేందర్ సోదరుడు ఈటల భద్రయ్య ఆహ్వానం మేరకు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఈటల నివాసానికి వెళ్లిన బండి సంజయ్ తేనీరు సేవించారు. అనంతరం కమలాపూర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించి 5 శతాబ్దాల చిరకాల వాంఛను నెరవేర్చిన నరేంద్రమోదీని మళ్లీ ప్రధానిని చేద్దామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ప్రజా సమస్యలపై కొట్లాడిన పార్టీ బీజేపీ అని తెలిపారు. నాపై వంద కేసులు పెట్టారు. 2సార్లు జైలుకు పంపిన భయపడలేదని, బీజేపీ కార్యకర్తలపై కేసులు పెట్టినా బెదరలేదన్నారు. ఢిల్లీలో మోదీ ప్రభుత్వం పైసలు పంపితే... తెలంగాణలో నాటి ప్రభుత్వం దారి మళ్లించిందని మండిపడ్డారు. కేంద్రంలో రామరాజ్యం నడుస్తోంది...తెలంగాణలో 10 ఏళ్లపాటు రాక్షస రాజ్యం నడిచిందన్నరు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. తెలంగాణ అప్పుల నుంచి బయటపడాలంటే రాబోయే ఎన్నికల్లో బీజేపీకే ఓటేయండని కోరారు. మోదీని మళ్లీ ప్రధానిని చేసుకుందాం... తెలంగాణకు అధిక నిధులు తెచ్చుకుందామని పిలుపునిచ్చారు.

## కేటీఆర్‌కు స్వాగతం పలికిన బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు



**వరంగల్ వాయిస్, పరకాల :** మేడిగడ్డ కాళేశ్వరం సందర్శన సందర్భంగా పరకాల నియోజకవర్గం గుడెప్పాడు ఎన్ఎస్అర్ హెూటల్ లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బీఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు వేముల నవీన్ బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్షం మధుకర్ స్వాగతం పలికారు.

## ఓటీటీలోకి వస్తొన్న
# హనుమాన్

టాలీవుడ్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ హనుమాన్ మహా శివరాత్రి కానుకగా మార్చి 08 నుంచి స్ట్రీమ్రింగ్ కానుంది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ ఎక్స్‌లో ప్రకటించింది.. తేజ సజ్జా కథా నాయకుడిగా నటించిన ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.300 కోట్లకు పైగా వసూళ్ళను రాబట్టింది. ఇదిలావుంటే ఈ మూవీ ఎప్పుడు ఓటీటీలోకి వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే వారికి గుడ్ న్యూస్ చెప్పారు మేకర్స్. హనుమాన్ మూవీ తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 వేదికగా ఈ చిత్రం ఈ  మరోవైపు ఈ సినిమాకు సీక్వెల్‌గా 'జై హనుమాన్'  రానున్నట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. 'హనుమాన్'కు సీక్వెల్‌గా వస్తున్న 'జై హనుమాన్‌కు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధమయిపోయిందని ప్రశాంత్ వర్మ వెల్లడించాడు.




## వైమానిక దళ ఆపరేషన్ ఆధారంగా
# ఆపరేషన్ వాలెంటైన్




తెలుగులో ఎయిర్ ఫోర్స్ యుద్ధం నేపథ్యంలో సినిమాలు ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు వరుణ్ తేజ్ ఈ యుద్ధ నేపథ్యంలో 'ఆపరేషన్ వాలెంటైన్'  సినిమాతో ప్రేక్షకుల ముందుకి వచ్చాడు.  శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాతో వరుణ్ తేజ్ హిందీలో అరంగేట్రం చేస్తున్నాడు. మానుషి చిల్లర్ ఇందులో కథానాయక. ఈ సినిమాలో హిందీ తెలుగు నటులు మిశ్రమంగా కనిపిస్తారు. అర్జున్ రుద్ర దేవ్ అలియాస్ రుద్ర భారత వైమానిక దళంలో స్క్వాడ్రన్ లీడర్, యుద్ధ పైలట్ కూడా. ధైర్య సాహసాలకు పెట్టింది పేరు, దానివలన అప్పుడప్పుడు పై అధికారులతో చివాట్లు కూడా తింటూ ఉంటాడు. అతని ప్రియురాలు అహన (మానుషి చిల్లర్) రాడార్ ఆపరేటర్ గా వైమానిక దళంలోనే పనిచేస్తూ ఉంటుంది. అర్జున్ ప్రాజెక్ట్ వజ్ర  సరిగా పని చేస్తోందో లేదో అని టెస్ట్ చేసే సమయంలో అతని మిత్రుడు (నవదీప్) ని కోల్పోతాడు. ఆ తరువాత పాకిస్తాన్ కి చెందిన టెర్రరిస్టులు భారత సైనికులను తీసుకు వెళుతున్న ట్రక్కులపై దాడి చేస్తారు, ఇందులో 40 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోతారు. దీనికి ప్రతిగా భారత వైమానిక దళం ఒక ఆపరేషన్ ప్లాన్ చేస్తుంది. ఏంటి ఆ ఆపరేషన్, అది ఎలా అమలు చేస్తారు, వజ్ర ప్రాజెక్ట్ నేపథ్యం ఏంటివన్నీ 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమాగా మలిచారు. ఈ కథ నిజ సంఘటనల ఆధారంగా తీసిన కథ. పాకిస్తాన్ టెర్రరిస్టులు జమ్మూ కాశ్మీర్ లోని పుల్వామా దాడిలో 40 మంది భారత సైనికులను పొట్టను పెట్టుకున్న ఉదంతం అందరికీ తెలిసినదే. దానికి ప్రతిగా భారత వైమానిక దళం పాకిస్థాన్లోని టెర్రరిస్ట్ క్యాంపులను విచ్ఛిన్నం చేసిన సంగతి కూడా తెలిసిందే. ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' అనే సినిమా ఈ కథ ఆ సంఘటన ఆధారంగా తీసుకున్నదే. అయితే తెలుగులో ఇలాంటి యుద్ధ నేపథ్యం ఉన్న సినిమా రావటం ఇదే మొదటిసారి. ఇలాంటి సినిమాలు చేయాలంటే చాలా కంప్యూటర్ గ్రాఫిక్స్ అవసరం, ప్రేక్షకులకి నమ్మించే విధంగా కూడా ఉండాలి, అలాంటి సన్నివేశాలు కూడా చూపించగలగాలి. ఇవన్నీ కాకుండా దేశభక్తి అనే భావోద్వేగంతో పాటు మనుషుల మధ్య కూడా ఆ భావోద్వేగాలు కనిపించాలి. అప్పుడే ఈ తరహా సినిమాలు విజయం సాధిస్తాయి. ఇక ఈ ఆపరేషన్ వాలెంటైన్ సినిమాకు వస్తే దర్శకుడు శక్తి ప్రతాప్ సింగ్ తన పరిధి మేరకు చేసాడు అని చెప్పొచ్చు, అక్కడక్కడ చిన్న చిన్న లోటుపాట్లు వున్నా తెలుగు సినిమాలో ఇటువంటి కథా నేపథ్యం ఉన్న సినిమా తీయడం హర్షించదగ్గ విషయమే. ఇంతకుముందు హృతిక్ రోషన్, దీపికా పదుకొనే జంటగా నటించిన 'ఫైటర్' సినిమా కూడా ఇటువంటి కథా నేపథ్యం ఉన్న సినిమా అవడం ఆసక్తికరం. ఇప్పుడు ఈ 'ఆపరేషన్ వాలెంటైన్' సినిమా కూడా అదే నేపద్యంలో వచ్చింది. ఇందులో దేశభక్తి కనిపిస్తుంది కానీ సినిమాలో భావోద్వేగాలు అంతగా కనిపించవు, కొన్ని దగ్గర్ల మరీ గ్రాఫిక్స్ అని అర్థం అయిపోతుంది. ఇది వ్యాపారాత్మకంగా నడుస్తుందా నడవదా అన్న విషయాన్ని పక్కన పెడితే వరుణ్ తేజ్ లాంటి నటుడు ఇలాంటి సినిమాతో ముందుకు రావడం హర్షణీయం.

## టోక్యోలో రష్మికకు
# అపూర్వ స్వాగతం



క్రంచీరోల్ అనిమీ అవార్డ్స్'లో భారత్ తరపున పాల్గొనేందుకు స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా జపాన్ రాజధాని టోక్యోకి వెళ్లింది . శనివారం టోక్యోలో ఈ అవార్డ్స్ వేడుక జరగనుంది. గ్లోబల్ ఈవెంట్‌గా జరుగుతున్న ఈ అవార్డ్స్ కార్యక్రమంలో భారతదేశం తరపున రష్మిక రిప్రెజెంట్ చేస్తోంది. ఈ గౌరవం దక్కిన ఏకైక నటిగా రష్మికా మందన్నా రికార్డ్ క్రియేట్ చేసింది. అయితే టోక్యో ఎయిర్ పోర్ట్‌లో ఆమెకు జపాన్ ఫ్యాన్స్ సర్‌ప్రైజింగ్ వెల్కమ్ చెప్పారు. రష్మిక ఫొటోస్‌తో డిజైన్ చేసిన ప్లకార్డులు చూపిస్తూ ఆమెను ఆహ్వానించారు. ఎయిర్ పోర్ట్‌లో అభిమానులు  ఇచ్చిన వెల్కమ్‌తో రష్మిక ఆశ్చర్యపోయింది. సర్‌ప్రైజ్ అవుతూ వారికి హాయ్ చెప్పింది. 'పుష్ప, డియర్ కామ్రేడ్' వంటి సినిమాలతో నేషనల్ క్రష్‌గా మాత్రమే కాదు.. గ్లోబల్‌గా రష్మిక అభిమానులను సంపాదించుకుంది. జపాన్‌లోనూ ఆమెకు ఫ్యాన్స్ ఉన్నారు. వారు తనపై చూపిస్తున్న ప్రేమకు పొంగిపోతూ.. రష్మిక తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రస్తుతం రష్మిక మందన్నా 'పుష్ప 2', 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాలతో పాటు ఓ హిందీ ప్రాజెక్ట్‌లోనూ నటిస్తోంది.





## పుష్ప-2 గురించి రోజుకో
# సంచలన వార్త
### సమంత తరహాలో జాన్వీ ఎంట్రీ సాంగ్

పుష్ప-2 గురించి రోజుకోవార్త సంచలనం కలిగిస్తోంది. ఇప్పుడీ సినిమా విడుదల కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మరోవార్త సంచలనంగా మారింది. అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్ 'పుష్ప-2'లో మెరవనుందని అంటున్నారు. బన్నీతో ఆడిపాడి అలరించనుందా అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. అధికారిక ప్రకటన రాలేదు కానీ ప్రస్తుతం టాలీవుడ్‌లో ఈ వార్త విపరీతంగా వైరల్ అవుతోంది. 'పుష్ప' సినిమాలో 'ఊ అంటావా మావా...' అంటూ పాట ఎంత ఊపు ఊపిందో తెలిసిందే. అందులో సమంత చేసిన అందాల సందడి అంతా ఇంతా కాదు. 'పుష్ప 2'లో కూడా ఆ తరహాలోనే ఓ ప్రత్యేక గీతం ఉంటుందని మొదటి నుంచి టాక్ నడుస్తోంది. ఇప్పటిదాకా పలువురి బాలీవుడ్ తారల పేర్లు వినిపించాయి. తాజాగా జాన్వీ కపూర్ పేరు బలంగా వినిపిస్తోంది. పుష్పరాజ్ పక్కన జాన్వీ కాలు కదపడానికి రెడీ అవుతోందని తెలుస్తోంది. మరి ఈ ప్రత్యేక గీతంలో ఆడి పాడడానికి సై అన్నారా? లేదా అన్న విషయంపై  ఇంకా ఎలాంటి స్పష్టత లేదు. ఇప్పటికే జాన్వీ తెలుగులో రెండు ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఎన్టీఆర్ 'దేవర' చిత్రంతోపాటు రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో కూడా జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోన్న సంగతి తెలిసిందే! చరణ్ సినిమా వేసవిలో ప్రారంభం కానుంది.  'పుష్ప 2'లో ప్రత్యేక గీతానికి జాన్వీ 'ఊ' అంటే టాలీవుడ్ స్టార్స్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, అల్లు అర్జున్‌లతో కలిసి నటించిన కథానాయిక అవుతుంది జాన్వీ.

# ఓరుగల్లు వేదికగా తపాల ఉద్యోగుల 12వ జాతీయ మహాసభలు

**రేపటి నుంచి జరిగే సభలకు ఏర్పాట్లు**

**మూడు రోజుల పాటు జరగనున్న సభలు**

**వివిధ రాష్ట్రాల నుంచి అతిథుల రాక**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం హనుమకొండ డివిజన్ ఆధ్వర్యంలో ఈనెల 2, 3, 4 తేదీలలో 12వ జాతీయ ద్వైవార్షిక మహాసభలు నిర్వహించనున్నారు. హనుమకొండ డివిజన్ ఆధ్వర్యంలో చారిత్రాత్మక ఓరుగల్లు మహానగరంలోని కాజీపేటలోని ఫాతిమానగర్, దివ్యదీప్తి భవన్, బాలవికాస సర్వీస్ సొసైటి ఆవరణలో రేపటి నుంచి జరగే మహాసభలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలంగాణ పోస్టల్ సర్కిల్ ఏర్పడిన తర్వాత అఖిలభారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం జాతీయ మహాసభలు తెలంగాణలో జరుపుకోవడం ఇదే మొదటి సారి. దీనికి ఎంతో సంతోషిస్తున్నామని హనుమకొండ డివిజన్ తెలంగాణ సర్కిల్ పోస్టల్ ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### దేశ నలుమూలల నుంచి అతిథులు..

దేశంలో 1,43,985 బ్రాంచి పోస్టాఫీస్ ల్లో పని చేస్తున్న 2,73,000 వేల మంది గ్రామీణ తపాల ఉద్యోగుల ప్రతినిధులు, ప్రతి రాష్ట్రం, ప్రతి జిల్లా నుంచి పాల్గొననున్న ఈ మహాసభలకు మన తెలంగాణ రాష్ట్ర సంఘం మరియు అన్ని డివిజినల్, బ్రాంచ్ ల సహకారంతో ఆతిథ్యం ఇవ్వడం మన అదృష్టంగా భావిస్తున్నట్లు అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర సంఘం సర్కిల్ సెక్రటరీ బండి జయరాజు అన్నారు. దేశ నలుమూలల నుంచి విభిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాల మేలవింపు కలిగిన సుమారు 3 వేల మంది గ్రామీణ తపాల ఉద్యోగుల ప్రతినిధులు, సౌహార్ధ ప్రతినిధులు, జాతీయ కార్మిక సంఘాల నాయకులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మంత్రులు, ఉన్నతాధికారులు, అతిథులు, కళాకారులు ఈ మహాసభలలో పాల్గొంటున్నారు.

### కన్నుల పండువగా మహాసభలు..

మూడు రోజుల పాటు కన్నుల పండువగా జరిగే ఈ మహాసభలకు కాకతీయుల గడ్డ విశిష్టతను చాటి చెప్పి, తెలంగాణ ఘనతను దేశం నలుమూలలకు విస్తరింపజేయాలనేదే తమ ఆకాంక్ష, అభిలాష అని హనుమకొండ డివిజనల్ సెక్రటరి, ప్రధాన కార్యదర్శి బొద్దున వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో చిరు ఉద్యోగాలు చేసుకుంటూ పోస్టల్ డిపార్టుమెంటు ద్వారా ప్రజలకు ఉత్తరాల బట్వాడా, సేవింగ్స్ బ్యాంక్, రికరింగ్ డిపాజిట్స్, సుకన్య సమృద్ధి యోజన అకౌంట్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్, పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్ సేవలు, జనరల్ ఇన్సూరెన్స్ సేవలు, ప్రధానమంత్రి కిసాన్ యోజన, జాతీయ ఉపాధిహామి పథకం, వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళల, గౌడ, చేనేత కార్మికులు, వికలాంగుల ఆసరా పించన్ల చెల్లింపులు, ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ వంటి అనేక సేవలందిస్తున్నారు.

### దేశ వ్యాప్తంగా సేవలు..

దేశ వ్యాప్తంగా నిజాయితీ, నిబద్ధత, అంకితభావంతో మారుతున్న టెక్నాలజి ప్రకారం సమర్థవంతమైన సేవలు అందిస్తున్నది గ్రామీణ తపాల ఉద్యోగుల ఘనతే అనేది జగమెరిగిన సత్యమనిఅఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం, తెలంగాణ రాష్ట్ర సంఘం సర్కిల్ ప్రెసిడెంట్ జి రాజేందర్ రెడ్డి అన్నారు. పోస్టాఫీసుల ద్వారా ఎన్నో సేవలు అందించగలమన్నారు. కానీ, లక్షల రూపాయల ఆర్థిక వనరులు సమకూర్చడం మా శక్తికి మంచిన వ్యవహారం అయినప్పటికీ ఆత్మవిశ్వాసంతో, మీ అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించగలమనే ధృడసంకల్పంతో ముందడుగు వేశామని తెలంగాణ రాష్ట్ర సంఘం సర్కిల్ సెక్రెటరి, బండి జయరాజు, హనుమకొండ డివిజినల్ సెక్రెటరి, ప్రధాన కార్యదర్శి, ఆహ్వాన సంఘం 12వ జాతీయ మహాసభలు బొద్దున వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర సంఘం సర్కిల్ ప్రెసిడెంట్ జి.రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అఖిల భారత గ్రామీణ తపాల ఉద్యోగుల 12వ జాతీయ మహాసభలకు దేశ వ్యాప్తంగా ఉన్న తపాల ఉద్యోగులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మహాసభల ఆహ్వాన కమిటీ కన్వీనర్ కర్ర యాదవరెడ్డి కోరారు.

# ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

**సీబీఐ కేసులో అప్రూవర్‌గా మారిన మాగుంట రాఘవ**



**వరంగల్ వాయిస్, న్యూఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుమారుడు మాగుంట రాఘవ సీబీఐ కేసులో అప్రూవర్ గా మారారు. ఈడీ కేసులో ఇప్పటికే మాగుంట రాఘవ అప్రూవర్ గా మారగా తాజాగా సీబీఐ కేసులోనూ అప్రూవర్ గా మారడానికి రాఘవ చేసుకున్న దరఖాస్తును తాజాగా రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కీలకంగా వ్యవహరించిన దినేశ్ అరోరా, శరత్ చంద్రారెడ్డి ఇప్పటికే అప్రూవర్లుగా మారగా తాజాగా మాగుంట రాఘవ సైతం అప్రూవర్ గా మారడంతో ఈ కేసుపై మరింత ఉత్కంఠ పెరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే కవితకు సీబీఐ నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలో రాఘవులు అప్రూవర్ గా మారడం సంచలనంగా మారింది. ఢిల్లీ ఈ కుంభకోణంలో మాగుంట పాత్ర ఉన్నట్లు ఇప్పటికే దాఖలు చేసిన చార్జిషీట్లు, పలువురి రిమాండ్ అప్లికేషన్లలో ఈడీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేతలకు రూ.100 కోట్ల మేర సౌత్ గ్రూపు ముడుపులు చెల్లించినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఈ సౌత్ గ్రూపులో మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఆయన కుమారుడు రాఘవ్ మాగుంట, కవిత, అరబిందో ఫార్మా సంస్థ డైరెక్టర్ శరత్‌చంద్రారెడ్డి భాగస్వాములుగా ఉన్నారని చెబుతోంది. సమీర్ మహేంద్రుకు చెందిన ఇండోస్పిరిట్స్ కంపెనీలో రాఘవ్‌కు 32.5 శాతం వాటాలు ఉన్నాయని ఈడీ గుర్తించింది. మద్యం విధానం రూపకల్పనలో భాగంగా జరిగిన పలు సమావేశాల్లో మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నట్లు ఆధారాలు సేకరించింది. ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో కూడా సమావేశాలు జరిగాయని, వాటికి అరుణ్ పిళ్కె, కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబు హాజరైనట్లు పేర్కొంది. ఆయన నివాసంలో ఈడీ, సీబీఐ సోదాలు కూడా నిర్వహించాయి. ఆయా హోటళ్లలో జరిగిన సమావేశాలు, రూపకల్పనలో భాగస్వామ్యం, సౌత్ గ్రూపు వ్యవహారాలు, ఇతర నిందితులతో సంబంధాలు, ముడుపుల చెల్లింపు, నగదు లావాదేవీలపై ఈడీ ప్రశ్నించింది. గతంలో చాలా కాలం పాటు ఈడీ కేసులో జైల్లో ఉన్నారు మాగుంట రాఘవ్ రెడ్డి. మాగుంట శ్రీనివాసులరెడ్డికి వైఎస్ జగన్ టిక్కెట్ నిరాకరించడం.. పార్టీ వ్యవహారాల్లో పట్టించుకోకపోవడంతో ఆయన ఇటీవల వైసీపీకి రాజీనామా చేశారు. టీడీపీలో చేరే అవకాశం ఉంది. మాగుంట రాఘవరెడ్డి ఈసారి ఎంపీ ఎన్నికల్లో పోటీ చేస్తారని ఆయన చెబుతున్నారు. అయితే ఇంత వరకూ చంద్రబాబునాయుడిని కలవలేదు. గతంలో కాంగ్రెస్ లో ఉండేవారు.. తర్వాత టీడీపీలో చేరారు. ఓ సారి టీడీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు . తర్వాత వైసీపీలో చేరి ఎంపీ అయ్యారు. మాగుంట కుటుంబం చాలా కాలం రాజకీయాల్లో ఉన్నా.. వారిపై ఎప్పుడూ స్కాం ఆరోపణలు రాలేదు. కానీ ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు మాత్రం మెడకు చుట్టుకుంది. మాగుంట కుటుంబానికి పెద్ద ఎత్తున మద్యం కంపెనీలు ఉన్నాయి.

# రైలు ప్రయాణం సులభతరం కావాలి

**ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇప్పుడున్న రైల్వే వ్యవస్థలో ఎక్స్ ప్రెస్ రైలులో ఒకే ఒక్క బోగి లేదా కొన్నిసార్లు రెండు బోగీలు మాత్రమే ఉండటంతో రిజర్వేషన్ లేని సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్ అన్నారు. ప్రజలు స్టేషన్ లో ప్రయాణించే వారి సంఖ్య కనుగుణంగా రైళ్లలో సాధారణ బోగీలు లేకపోవడం తీవ్ర అన్యాయమని, ప్రయాణికులు వందలలో భోగీలు ఒకే ఒక్కటి లేదా రెండు ఉండటం శోచనీయమన్నారు. ప్రతి రైలులో కనీసం సాధారణ బోగీలు ఐదు తప్పనిసరిగా ఉండాలని డిమాండ్ తో దేశవ్యాప్త ప్రధానమంత్రికి కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని హనుమకొండ భీమారంలో అంపశయ్య నవీన్ ప్రారంభించి మొదటి ఉత్తరాన్ని రాశారు. ప్రముఖ సామాజికవేత్త, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ కూడా ఈ దేశవ్యాప్త కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని తమ కార్యక్రమంగా తీసుకొని జయప్రదం చేసి ప్రధానమంత్రికి తమ అభిప్రాయాలను తెలియజేయాలన్నారు. తద్వారా మన హక్కులను సాధించుకోవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు, ప్రతి రైలులో ఐదు బోగీల సాధన సమితి ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ చప్పిడి వరప్రసాదరావు, కర్ణాటక కన్వీనర్ పి.దామోదర్, ఉద్యమ తమిళనాడు రాష్ట్ర కన్వీనర్ గాజుల విజయచంద్ర, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు తేరాల యుగంధర్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సమతా కన్వీనర్ వెలుదండి సుమలత, తెలంగాణ సైకాలజీస్టుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ మియాపురం శివుడు, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొడక్షన్ కౌన్సిల్ అధ్యక్షుడు కజాంపురం దామోదర్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ వెనగంటి శుభలతోపాటు ప్రతి రైలులో ఐదు బోగీల సాధన సమితి వివిధ జిల్లాల కన్వీనర్లు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతితో పేదల జీవితాల్లో వెలుగులు

**జీరో కరెంట్ బిల్ లాంఛనంగా ప్రారంభించిన కొండా సురేఖ**

**లబ్ధిదారురాలికి అందజేసిన మంత్రి**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని భగత్ నగర్ లో 200 యూనిట్ల ఉచిత జీరో కరెంట్ బిల్‌ను రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుక్రవారం మల్లికా అనే లబ్దిదారురాలికి జీరో బిల్ అందచేసి లాంఛనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పేద వారి ఇంట్లో ఉచిత కరెంట్ వెలుగులు ప్రసాదించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని పోయిన నెల 27 నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, వివిధ మంత్రుల సమక్షంలో ప్రారంభించడం జరిగిందన్నారు . నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా 6 గ్యారంటీలను తీసువచ్చామని , పూర్తి విశ్వాసంతో మమ్మల్ని ప్రజలు ఆదరించారని అన్నారు . గృహ జ్యోతి ఫథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎన్పిడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ శ్రీ వి. మోహన్ రావు , సూపెరిటెండింగ్ ఇంజినీర్ మధుసూదన్, డీఈ టౌన్ మల్లికార్జున్, ఎస్ ఏఓ సంజీవ రావు పాల్గొన్నారు

# దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయ్

**కేటీఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్**



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** మల్కాజిగిరిలో పోటీ చేసి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ సీఎం రేవంత్ రెడ్డికి చేసిన సవాల్‌పై రాష్ట్ర మంత్రులు ఘాటుగా స్పందించారు. దమ్ముంటే సిరిసిల్లలో రాజీనామా చేయి.. మాలో ఎవరో ఒకరు పోటీ చేస్తారని ప్రతిసవాల్ విసిరారు. వందలకోట్లు ఖర్చు పెట్టి అత్తెసరు మెజార్టీతో గెలిచిన కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కేటీఆర్ ఓడితే పార్టీ క్లోజ్ చేస్తానని ప్రకటించేందుకు కేసీఆర్ సిద్ధమా? అని ప్రశ్నించారు. తాను సిరిసిల్లలో ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని అన్నారు. కేటీఆర్ కు టెక్నికల్ నాలెడ్జ్ లేదని చెప్పారు. కేటీఆర్ ఓ చిన్న పిలగాడని, తన స్థాయి కేటీఆర్‌ది కాదని అన్నారు. కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదని, లక్షల కోట్లు మాత్రమే ఉన్నాయని విమర్శించారు. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు హామీలు అమలు చేశామన్నారు. ఇది చూసిన బీఆర్ఎస్ నేతలకు కళ్లు మండుతున్నాయని..అందుకే ఏదేదో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్ మతి భ్రమించినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపును జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామన్నారు పొన్నం ప్రభాకర్.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com